ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

| గురువారం | 29 మే , 2025 | పేజీలు : 06 |
| --- | --- | --- |

## బోరు వద్ద నీళ్లు తాగినందుకు బాలుడిపై కానిస్టేబుల్ దాడి



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : దాహం తీర్చుకోవడానికి బోరు నీళ్లు తాగినందుకు మైనర్ బాలుడిపై కానిస్టేబుల్ దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మజ్జిగ ప్రవీణ్ ఈనెల 26న తన తల్లి విజయ గొర్రెలు మేపుతుండగా భోజనం తీసుకుని వెళ్ళాడు. వీరి వ్యవసాయ బావి పక్కనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న లింగం నాయక్ వ్యవసాయ భూమి కౌలుకు చేస్తున్నాడు. కానిస్టేబుల్ కౌలుకు చేస్తున్న బోరు వద్ద తాగడానికి వాటర్ బాటిల్లో నీళ్లు పట్టుకున్నాడు. మేతమేస్తున్న గొర్రెలు కూడా నీళ్లు తాగడానికి బీడు పొలంలోకి వచ్చాయి. దీంతో ఆగ్రహించిన కానిస్టేబుల్ లింగం నాయక్ బోరు ఆన్ చేసి తాగడానికి నీళ్లు పట్టుకుంటావా అంటూ ఆగ్రహంతో విచక్షణ రహితంగా కర్రతో చితిక బాధినట్లు బాలుడితో పాటు తల్లి విజయ తెలిపారు. దాడి చేసిన రోజే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ బాలుడిపై ఆకారణంగా దాడి చేసి చితకబాదిన కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### రైతులు గుర్తింపు పొందిన డీలర్ల నుండి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి

### కల్తీ విత్తనాలు అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్

### కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. బుధవారం అర్వపల్లి మండల కేంద్రంలో గల మన గ్రోమోర్ సెంటర్, సూర్యాపేట మార్కెట్‌లో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందించాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. రైతులకు ఖరీఫ్ సీజన్‌కి సరిపడే కాంప్లెక్స్ ఎరువులు, యూరియా, యన్‌పికె లాంటి ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఏ రకం పత్తి విత్తనాలపై ఆసక్తిచూపిస్తున్నారు అనే విషయాన్ని ఆరా తీశారు. సూర్యాపేట పట్టణం మార్కెట్‌లో ఉన్న ఎరువుల దుకాణాన్ని పరిశీలించి మాట్లాడుతూ గుర్తింపు పొందిన డీలర్లు ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలని తెలిపారు. కల్తీ విత్తనాలు అరికట్టేందుకు జిల్లాలో వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్ అధికారులతో టాస్క్‌పోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు జిల్లా అంతట ఆకస్మిక తనిఖీలు చేసి నకిలీ విత్తనాలు అమ్మేవారిని గుర్తించడం జరుగుతుందని అన్నారు. రైతులకు సక్రమంగా ఎరువులు, విత్తనాలు పంపిణీ చేసేలా సూచనలు చేయడం జరిగిందని, గుర్తింపు పొందిన డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన కమిషన్ తీసుకుని రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలని సూచించారు. రైతులు ఎక్కడ పడితే అక్కడ కాకుండా గుర్తింపు పొందిన డీలర్ల నుండే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఆర్డీవో వేణుమాదవ్, ఎంపిడివో, మండల వ్యవసాయశాఖ అధికారులు గణేష్, కృష్ణ, సందీప్ పాల్గొన్నారు.

## ధాన్యం వేగంగా తరలించాలి

ప్రజాపక్షం/తిరుమలగిరి: ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం తిరుమలగిరి మండలం కొక్యతండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను 600 చదరపు అడుగులలో మాత్రమే నిర్మించుకుంటేనే 5 లక్షల రూపాయల ఆర్థికసాయంకు అర్హులు అవుతారని తెలిపారు. ఇస్లావత్ యాకమ్మ, ఇస్లావత్ జగన్‌లు నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొక్యతండా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ఇప్పటి వరకు ఎన్ని లోడ్లు వెళ్లాయని, ఇంకా ఎన్ని లారీలు అవసరం ఉంటాయి అని నిర్వాహకులని అడగ్గా ప్రతిరోజు మూడు లారీల లోడ్లు పంపుతున్నామని, ఇప్పటి వరకు 34 లోడ్ల ద్వారా మొత్త 11,064 క్వింటాలు ధాన్యం మిల్లులకు తరలించామని తెలిపారు. ఈ రోజ నుండి అదనంగా మూడు లారీలు పంపిస్తామని, ప్రతిరోజు ఆరు లారీల ధాన్యం లోడ్ చేసి మిల్లులకి తరలించాలని కలెక్టర్ నిర్వాహకులకు ఆదేశించారు. అనంతరం తిరుమలగిరి మార్కెట్ యార్డును పరిశీలించి, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకుని త్వరగా ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాదవ్, సివిల్ సప్లై డియం ప్రసాద్, ఎంపిడివో ప్రసాద్, ఏపీఎం మధు, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి కిరణ్, సెంటర్ ఇన్‌ఛార్జి సురేందర్, అధికారులు పాల్గొన్నారు.



## కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లకు నిర్వహించిన ఒక్క రోజు పారిశుద్ధ్యం, తడి చెత్త, పొడి చెత్త సేకరణ, వర్మికంపోస్ట్ తయారీ, తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు, మల్టీ పర్పస్ వర్కర్లను తడి, పొడి చెత్త ఏ విధంగా వేరుచేస్తున్నారు, వర్మి కంపోస్ట్ తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేయాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. 743 మంది పంచాయతీ కార్మికులకు పోస్టల్ ఇన్సురెన్స్ ను మూడు సంవత్సరాల పాటు తన సొంత ఖర్చులతో చేపించి ప్రతి కార్మికునికి రూ. 10లక్షల ప్రమాద బీమా కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు. మండల అభివృద్ధి ప్రధాత శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల కోసం అవసరమైన గ్లౌజులు, యూనిఫారంలు, శానిటరీ వస్తువులను తన వంతుగా మరోసారి అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్పివో శంకర్‌నాయక్, పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, నాయిని మాధవరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు యుగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## మౌలిక వసతులకు ప్రాధాన్యం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం/దేవరకొండ: భవిత కేంద్రాలలో యాక్టివిటి రూంకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భవిత కేంద్రాల్లో కల్పించాల్సిన కనీస మౌలిక వసతులను ఆమె తనిఖీ చేశారు. ర్యాంపు, టాయిలెట్స్, రూంలతో పాటు పరికరాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అన్ని కేంద్రాల్లో యాక్టివిటి రూంకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా యాక్టివిటి రూం తోపాటు భవిత కేంద్రాల్లో చేపట్టిన నిర్మాణాలను పూర్తి చేయాలని అన్నారు. విభిన్న సామర్థ్యాలు కలిగిన విద్యార్థులు భవిత కేంద్రాలకు వస్తున్నందున వారు సులభంగా కేంద్రంలోకి వచ్చే విధంగా ఎలాంటి అడ్డంకి లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందని, ప్రత్యేకించి ఈ అంశంపై ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో రమణా రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్‌కుమార్, ఎంపిడివో డానియల్, ఏఈ లష్కర్, తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంఈవో మాతృనాయక్ తదితరులు ఉన్నారు.





## నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేస్తాం

**ప్రజాపక్షం/మునగాల:** రైతుల అమయాకత్వాన్ని ఆసరా చేసుకుని నకిలీ విత్తనాలు అమ్మితే దుకాణదారులపై పిడియాక్ట్ నమోదు చేస్తామని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, మండల వ్యవసాయశాఖ అధికారి రాజుతో కలిసి తనిఖీలు చేశారు. దుకాణాల్లోని స్టాక్ రిజిష్టార్‌లు, మిని బుక్‌లు, లైసన్స్ సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మినట్లు తమ దృష్టికి వస్తే ఉపేక్షించకుండా పిడియాక్ట్ నమోదు చేస్తామన్నారు.

## అడ్మిన్ అదనపు ఎస్‌పిగా రవీందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా అడ్మిన్ అదనపు ఎస్‌పిగా రవీందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్‌పి కె.నర్సింహాను మర్యాదపుర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఇంతకు ముందు అదనపు ఎస్‌పిగా పనిచేసిన మేక నాగేశ్వరరావు డిజిపి కార్యాలయానికి అటాచ్ అయ్యారు. ఆయన స్థానంలో రవీందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న నాగేశ్వరరావును జిల్లా ఎస్‌పి నర్సింహా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అడ్మిన్ అదనపు ఎస్‌పి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు.

## మెరుగైన సేవలు అందించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్,పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబులు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి పలు సమస్యలను గుర్తించారు. గుర్తించిన సమస్యల గురించి సూపరింటెండెంట్ డాక్టర్.ప్రవీణ్‌కుమార్‌తో,ఆర్ఎమ్ఓ అధికారి రవికుమార్‌ల దృష్టికి తీసుకువెళ్ళారు. అలాగే ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు ఇందిరాల నరేష్,రామాల అనిల్,గొబ్బి అబ్రహం,పాలపాటి నరసింహారావు,తాటికొండ కిషోర్,నక్కినబోయిన శంకర్ పాల్గొన్నారు.



# చదువుతోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** చదువుతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్‌లో శ్రీకృష్ణ సేవాట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 2025 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 450 మార్కులకు పైగా సాధించిన 127 మంది యాదవ్ విద్యార్థులకు ట్రస్టు ఆధ్వర్యంలో రూ.4 నగదును పంపిణీ చేశారు. ట్రస్టు చైర్మన్ డాక్టర్ బూర రామ్మూర్తియాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ నీతి, నిజాయితీగల యాదవ్‌లు విద్య, ఆర్థిక, రాజకీయంలో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు గ్రంథాలయాలు, టివి మాధ్యమాల ద్వారా విద్యను పొందాలన్నారు. శ్రీకృష్ణ ట్రస్టు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.



కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఐదు సంవత్సరాలు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయడానికి శ్రీకృష్ణ సేవా ట్రస్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, సభ్యులు మరియాదా సైదులుయాదవ్, గుద్దేటి సైదులుయాదవ్, బూర గాయత్రియాదవ్ పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్‌నేరాల పట్ల పటిష్టంగా పనిచేస్తున్నాం




**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** డ్రగ్స్, సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసులు పటిష్టంగా పనిచేయడం జరుగుతుందని ఎఎస్ఐ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఇమాంపేట ఆదర్శ పాఠశాలలో కెపాసిటి బిల్డింగ్ టీచర్స్ ప్రొగ్రాం సందర్భంగా వ్యాయమ ఉపాధ్యాయులకు డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల, కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా, ఎటిఎం, వివరాలతో పాటు ఓటిపి వివరాలు ఇతరులకు తెలియకుండా గోప్యంగా ఉంచాలన్నారు. సైబర్ నేరాలపై 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. యువతి, మహిళలను ఎవరైనా వేధిస్తే 100 సమాచారం ఇవ్వాలన్నారు. సూర్యాపేట షీటీమ్ సెల్ 8712 6860 56 సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం పోలీస్ కళాబృందం తమ ఆటపాటలతో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ దేవరాజు, క్రాంతి, పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, పిడి మల్లేశం, పిడి హెడ్‌కానిస్టేబుల్ కవిత, మహిళసాధికారత జిల్లా కోఆర్డినేటర్ చైతన్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సావర్కర్ 142వ జయంతి కార్యక్రమం

**ప్రజాపక్షం/భువనగిరి :** సావర్కర్ 142వ జయంతి సందర్భంగా స్వాతంత్ర వీర సావర్కర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భువనగిరిలోని సావర్కర్ చౌరస్తా వద్ద వీర సావర్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సుర్వి శ్రీనివాస్ మాట్లాడుతూ త్యాగం పోరాటం దేశభక్తి కలిగినటువంటి వ్యక్తి వినాయక దామోదర వీర సావర్కర్ అని అన్నారు. పోరాటమే ఊపిరిగా దేశ ప్రజల కోసం స్వాతంత్రం కాంక్షిస్తూ ఆంగ్లేయులతో పోరాడిన వ్యక్తి ఎన్నో సంవత్సరాలు జైలు జీవితం గడిపారని చెప్పారు. దేశ ప్రజలు వీర సావర్కర్ ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర వీర సవర్ కార్ విగ్రహ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు సాల్వీర్ శ్రీనివాస్ పోల శ్రీనివాస్, మెరుగు మధు, రత్నాపురం శ్రీశైలం, నర్ల నర్సింగ్ రావు, రత్నాపురం బలరాం, నీలం



రమేష్, జనగాం నరసింహ చరి, నల్లమాస వెంకటేశ్వర్లు, పోతంశెట్టి భరత్, కేమోజు మల్లికార్జున్ సతీష్, ఉడుత భాస్కర్, రాళ్లబండి కృష్ణచారి, కొల్లోజు శ్రవణ్, కొలిచేలిమ మల్లికార్జున్, వాస నర్సింగ్, ఎద్దు గాని సంతోష్, మౌలిక కిష్టన్డి, ఎరుపుల శివ, స్నానం చెర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు తైక్వాండో దోహదం

**ప్రజాపక్షం/చండూరు:** తైక్వాండో నేర్చుకోవడం వలన విద్యార్థులు ఆత్మరక్షణ పెరగడంతో పాటు శారీరక దృఢత్వానికి దోహద పడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు . ఈ నెల 25వ తేదీ ఆదివారం నాడు నల్లగొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు నల్లగొండ పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలలో చండూరు మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యా సంస్థల ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబర్చి పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులు వేదాన్షి , కె. రిత్విక్ , ఎం మధు బంగారు పతకంను సాధించగా, ఎం ఉధిత్ వెండి పతకంను సాధించారు. పతకాలను



సాధించిన విద్యార్థులకు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ట్రైనర్ రమేష్ , వెంకటేశ్వర్లు , యాదయ్య ,విజయ్ పాల్గొన్నారు.



## బిసి సంక్షేమ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా అశోక్

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం మర్రిగూడెం గ్రామశాఖా అధ్యక్షుడిగా కడియాల అశోక్‌ను నియమిస్తూ ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాస్ బుధవారం స్థానిక బీసీ భవన్‌లో నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. 52 శాతం ఉన్న బీసీలకు రాష్ట్రంలో ,దేశంలో దక్కవలసిన వాటా రావడంలేదని న్యాయంగా రావాలసిన వాటా కోసం బీసీలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు,మండల అధ్యక్షులు అంజి యాదవ్,ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు,మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప,చేపూరి నరసింహారావు,కాల్వ వెంకటేశ్వర్లు,యుగంధర్ చారి,శెట్టి శ్రీనివాస్,కొత్తూరి బ్రహ్మచారి,కోలపాటి వెంకటేశ్వర్లు,కర్నే కృష్ణ,అన్నదానం గోపి,వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మించొద్దని నిరసన



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మా గ్రామ శివారులో సెల్‌టవర్ నిర్మించొద్దని మండలంలోని జంకుతండా గ్రామస్థులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉమర్‌ఖలీల్ మాట్లాడుతూ వెంకటాద్రిపాలెం గ్రామ శివారులో జంకుతండా గ్రామానికి ఆనుకోని కొత్త ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని అందులో భాగంగానే సెల్‌టవర్ నిర్మాణానికి గుంతను తవ్వారని అన్నారు. ఇప్పటికే గ్రామ శివారులో అనేక ఇండస్ట్రీలు ఉండడం వల్ల దుమ్ము, ధూళి కారణంగా అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు సెల్‌టవర్ నిర్మించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు ఇబ్రహీం, నగేష్, ప్రసాద్, ఉస్మాన్, భాస్కర్, నిర్మల, మైసమ్మ, ఖయ్యూం, నజీర్, ఝాన్సీ పాల్గొన్నారు.

## కెహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని కోరటికల్ గ్రామంలో జోగు లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహాయంతో రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, సెక్రటరీ జనరల్ శ్రీనివాస్, బిఆరెస్ మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, బిఆర్‌ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జోగు రామచంద్రయ్య, సీనియర్ నాయకులు జోగు స్వామి, బొంత విఘ్నేశ్, చుంచు నర్సయ్య, కుమ్మరి కుంట్ల యాదగిరి, చుంచు రాజయ్య, చుంచు లక్ష్మయ్య, ఊదరి మల్లయ్య, దుప్పెల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





## యాదయ్యకు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఐతరాజు యాదయ్యకు నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, ఇదుకుళ్ళ బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు



**ప్రజాపక్షం/చింతపల్లి:** మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌తో పాటు చింతపల్లి మండల కేంద్రలోని నాగార్జునసాగర్ రహదారిపై స్థానిక ఎస్ఐ రామ్మూర్తి సిబ్బందితో కలిసి బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో పదిమందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయినట్టు ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, నడిపిన, మైనర్లకు వాహనాలు అప్పగిస్తే మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## బిసిలకు నాలుగు మంత్రి పదవులు ఇవ్వాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కులగణన చేసి బీసీలు 56శాతం ఉన్నారని తేల్చిన కాంగ్రెస్ పార్టీ అదే రీతిలో బీసీల జనాభా దామాషా ప్రకారం ఇంకా నాలుగు మంత్రి పదవులు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కులగణన చేసినం అని చెప్పుకోవడం కాదని బీసీలపై ప్రేమ ఉంటే మిగిలిన ఆరు మంత్రి పదవుల్లో బీసీలకు నాలుగు మంత్రి పదవులు కేటాయించాలన్నారు. లేకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు.

## ముందస్తు బడిబాట

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్త పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ ఎర్ర ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఒకటవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులను గృహ దర్శనం చేసి పాఠశాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు ఉషశ్రీ, అంగన్‌వాడీ టీచర్ విక్టోరియా, మహేష్, సోమయ్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి శాసనసభలో బిల్లు పెట్టి ఆమోదించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి,సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణలు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని యాదవ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిసి బిల్లు కు చట్టబద్రత కల్పిస్తూ వెంటనే జీవో జారీ చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బిల్లును కేంద్రానికి పంపినామని అక్కడి నుండి జవాబు రాలేదని కేంద్రం పై నెట్టి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి షర్తు యాదగిరి,వల్ల కీర్తి శ్రీనివాస్,మల్లెబోయిన సతీష్ యాదవ్,సుంకరబోయిన శివ యాదవ్,అల్లి చంద్రయ్య ఆడం తిరుపతి గౌడ్,కొవ్వూరి హరిబాబు,గంజి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## చెర్వుగట్టులో ఎటిఎం సెంటర్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లిః** తెలంగాణ శ్రీశైలంగా ప్రసిద్ధి గాంచిన జిల్లాలోని చెర్వుగట్టు శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానానికి నిత్యం వేల మంది భక్తులు వచ్చి వెళ్లుతున్న క్రమంలో ,డిజిటల్ ఇండియా గా మారిన తరుణంలో భక్తులు ఎదుర్కొంటున్నా లావాదేవీల సమస్యల పరిష్కారినికి దేవస్థాన ప్రాంగణంలో బ్యాంక్ ఏటిఎం సెంటర్‌ను ఏర్పాటు చేయాలని యువజన నానయకుడు వాడపల్లి నవీన్ కోరుతూ ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ కమల్ క్రాంత్ కి వినతి పత్రం అందజేశారు. బుధవారం మండలకేంద్రంలోని ఎస్‌బిఐ బ్రాంచ్ కార్యలయంలో గ్రామస్థులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రముఖ క్షేత్రమేన చెర్వుగట్టు దేవస్థానికి ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నా నేపథ్యంలో గుట్ట పరిసర ప్రాంతాలలో, చెర్వుగట్టు ఎల్లారెడ్డి గూడెం గ్రామాలలో ఏటిఎం సౌకర్యం లేకపోవడం వల్ల భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వినతి పత్రంపై బ్యాంక్ మేనేజర్ స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సాధ్యమైనంత తొందరలో ఏటిఎం సెంటర్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## 30న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**ప్రజాపక్షం/చిట్యాలః** ఉపాధి హామీ చట్ట పరిరక్షణకై, కూలీల సాధనకై ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య కోరారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో బుధవారం జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పేద ప్రజల ఉపాధి కోసం తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడవాలని చూస్తుందని విమర్శించారు. పథకంలోని నిధులను క్రమ క్రమంగా తగ్గిస్తూ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తుందని ఆరోపించారు. గత సంవత్సరం రూ 2.50 లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ. 90 వేల కోట్లను మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ప్రతి వారం రావల్సిన కూలీ డబ్బులు అనేక వారాలు గడుస్తున్నా వారు పొందలేక పోతున్నారని అన్నారు. కూలీల సమస్యలపై సంఘం చేపడుతున్న పోరుకు అందరు కలిసి రావాలని అయిలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు, ఉపాధ్యక్షులు కత్తుల లింగస్వామి, నాయకులు కల్లూరు కుమారస్వామి, గుడిసె లక్ష్మినారాయణ, మెట్టు పరమేశ, కోనేటి రాములు, నర్సింహ్మా చారి,నకిరేకంటి రాములు, రెడపాక మల్లయ్య, అరూరి నర్సింహ్మా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.







## మే 31న చలో వరంగల్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఈనెల 27న ఢిల్లీలో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ పురస్కారం దక్కడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ అన్నారు.బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తరతరాలుగా అంటరానితనానికి, అవమానాలకు సమాజ ఆదరణకు దూరమైన మాదిగ జాతి ఇప్పుడిప్పుడే మందకృష్ణ మాదిగ పోరాటం వల్ల గుర్తింపు పొంది హక్కులను సాధించుకుంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి గర్వకారణమని అన్నారు. ఢిల్లీ నుండి పద్మశ్రీ అవార్డుతో ఈనెల 31న వరంగల్ జిల్లా కేంద్రానికి తిరిగి వస్తున్న సందర్భంగా మందకృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలకడానికి ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి పెద్ద ఎత్తున రైల్వే స్టేషన్ కు జాతీయస్థాయిలో మాదిగ, మాదిగ ఉప కులాలు, ప్రజలు ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రతి మండలం నుండి రెండు భారీ వాహనాలలో కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు.ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లపాక వెంకన్న మాదిగ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లంకపల్లి నగేష్,కురుపాటి కమలమ్మ,మాచర్ల సుదర్శన్,గట్టు మల్లయ్య ,ప్రసాద్, హరి ఏడుకొండలు,కొత్త వెంకన్న, జలంధర్, వీరబోయిన సైదులు,మాసారం వెంకన్న, తల కొప్పుల రాజు, మల్లపల్లి రాంబాబు, రణవీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ 15వ మండల మహాసభ

**ప్రజాపక్షం/మునుగోడు:** సిపిఐ 15వ మండల మహాసభను మండలంలోని సింగారం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు మండల కార్యదర్శి చాపల శ్రీను తెలిపారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు హాజరవుతున్నారు కావునమండల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

## అధికారులపై చర్యలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపాలిటి స్పెషల్ ఆఫీసర్‌గా నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. వెంటనే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చిన ఆయకు కమీషనర్ ఎండి.యూసఫ్ సిబ్బంది ఆహ్వానించి శాలువా కప్పి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయ పనితీరును, పరిస్థితి తెలుసుకున్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో విధులకు సక్రమంగా రాని టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్యను రాష్ట్ర టౌన్‌ప్లానింగ్ డైరెక్టర్‌కు సరెండ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సుబ్రహ్మణ్యం, నరేందర్, వెంకట్‌లను ఎందుకు సస్పెండ్ చేయకూడదో షోకాజ్ నోటీసు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా కార్యాలయంలో పనిచేసే ముగ్గురికి సెక్షన్‌లు మార్చినట్లు, మెమోలు ఇచ్చినట్లు తెలిపారు. సక్రమంగా విధులు నిర్వహించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## బస్టాండ్‌లో సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సూపరింటెండెంట్ యాదగిరికి బీసీ సంక్షేమ సంఘం మహిళ కార్యదర్శి బంటు కవిత, బీసీ సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు సురేష్‌యాదవ్, బీసీ జేఏసీ కోకన్వీనర్ చేగొండి మురళీయాదవ్‌లు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండ్‌లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, మౌలిక వసతులు లేవని, బస్టాండ్ 50 సంవత్సరాల క్రితం కట్టిన కట్టడం కావడంతో పెచ్చులూడి ప్రయాణికుల మీద పడుతుందన్నారు. బస్టాండ్ ఆవరణలో వర్షను నీరు నిలుస్తుండడంతో ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతన్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో భారతి, కిరణ్, ప్రవీణ్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలి



**ప్రజా పక్షం/తిరుమలగిరి సాగర్:** తిరుమలగిరి మండల పరిధిలోని కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సిపిఎం మండల కమిటీ అధ్వర్యంలో బుధవారం తాహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో కబ్జాలకు గురైనటువంటి ప్రభు త్వ భూములను తిరిగి వెలికి తీసుకొని పభుత్వ కార్యాలయాలు కేటాయించాలని అన్నారు.మండలం ఏర్పడి సుమారు 8 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఏ ఒక్క కార్యాలయానికి స్థలం కేటంచాలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తిరుమలగిరి మండల కమిటీ సభ్యులు జగదీష్, పుల్లన్న, చాంద్పాషా, గోపి, నితిన్ పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలులో చిత్తశుద్ధితో ముందుకు

**ప్రజాపక్షం/గుండాల;** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉపేందర్‌గౌడ్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా రైతు రుణ మాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్, ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం జరిగిందని, త్వరలోనే నూతన రేషన్ కార్డులు ఇవ్వబోతున్నట్లు ఆయన తెలిపారు.

## గట్టుసింగారం జనగామ బస్సు పునరుద్ధరణ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : గట్టుసిగారం గ్రామానికి నూతన బస్‌ను జనగాం డిపో నుండి గట్టుసింగారం మరియు జగద్గిరిగుట్ట వరకు ప్రాంభించారు. టీఎస్ ఆర్టీసీ ఈడి సిహెచ్ వెంకన్న, జనగాం డిపో మేనేజర్ మరియు ఈదుల అఖిల్ (బంటి) /ఈదుల ప్రవీణ్, వీరి కృషి వల్ల గట్టుసింగారం గ్రామానికి బస్ సౌకర్యం కల్పించారు. షెడ్యూల్ ఉదయం 5 గంటలకు జగద్గిరి గుట్ట నుండి భయలుధేరి 9 గంటలకు గట్టుసింగారం చేరును ఇక్కడి నుండి జనగామ పోయి సాయంత్రం 4 గంటలకు గట్టుసింగారం వచ్చి జగద్గిరిగుట్టకు పోవును. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## స్వామికి సన్మానం



**ప్రజాపక్షం/మోటకొండూర్** : సికింద్రాబాద్ కోర్టులో సెక్రటరిగా నియామకం అయిన వర్టూర్‌కు చెందిన బోట్ల స్వామిని తోటి 1995/96 బ్యాచ్‌కు చెందిన తోటి విద్యార్థులు ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం బొట్ల స్వామి జ్యోతి పెండ్లి రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పెండ్లి రోజు శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్ల యాదగిరి, సిపిఐ మోటకొండూరు మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, కొల్లూరి మల్లేష్, పల్లె శీను, కర్రె శీను, బిసా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన ఎన్నారై రవి

**ప్రజాపక్షం/అనంతగిరి:** మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని అనంతగిరి మండలానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ రవి పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లంకొండ రవి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గంలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ పేద వర్గాలకు అండగా నిలదుతున్నందుకు రవిని ఘనంగా సన్మానించారు. తప్పని సరిగా తనవంతు సహకారం ఉంటుందని జగదీష్‌రెడ్డి చెప్పినట్లు రవి తెలిపారు.



# సమర్థంగా నీటిని వినియోగించాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్:** వర్షపు నీటిని సమర్ధవంతంగా వినియోగించుకోవాలని యాదగిరిగుట్ట వ్యవసాయ సహాయ సంచాలకులు శాంతి నిర్మల అన్నారు. ఆమే బుధవారం మోటకొండూర్ మండల కేంద్రంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అను కార్యక్రమం ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ రైతులు సాగునీటిని ఆదా చేసి, భావితరాలకు అందించాలన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధన , విస్తరణ సంఘం సభ్యులైన మంతపురి యాదగిరి మాట్లాడుతూ బిందునీటి సేద్యం ద్వార నీటి ఆదాతో పాటు అధిక దిగుబడి సాధ్యమన్నారు. బిందునీటి సేద్యానికి ఉద్యాన శాఖ సబ్సిడీలను అందజేస్తుందన్నారు. ప్రధానంగా 5 అంశాలని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ బి.అనిల్ కుమార్, బి.రాజా మధుశేఖర్, మండల వ్యవసాయాధికారి రమాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు సురేష్, వెంకటేశ్, శివాని, మాజి సర్పంచ్ ఐలయ్య, అభ్యుదయ రైతులు కంచి మల్లయ్య, సిద్ధా రెడ్డి, యెల్లారెడ్డి, రామకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## హామీలు అమలులో ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హమాలీను అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జి క్యామమల్లేష్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో రాష్ట్ర మొత్తం అస్తవ్యస్తంగా మారిందని, 18 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు మరిచి కెసిఆర్‌పై అక్రమ కేసులు పెడుతుందని, వ్యవసాయ రంగం విషయంలో గత రెండునెలలుగా రైతులు పండించిన ధాన్యంను కొనుగోలు చేయకుండా రైతుల వరిగింజలు మెలకలు ఎత్తుతున్నాయని, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాష్ట్రం బాగుపడదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, దుగ్యాల రవీందర్‌రావు, తడకమళ్ల రవికుమార్, బొజ్జసాయికిరణ్ పాల్గొన్నారు.



## కుమారి మృతి ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరనిలోటు

**ప్రజాపక్షం/మునగాల:** ముల్కలపల్లి కుమారి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరనిలోటు అని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ముల్కలపల్లి కుమారి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ముల్కలపల్లి రామును పరమార్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వట్టెపు సైదులు, ముత్యాలు, దేవరం వెంకటరెడ్డి, గందం సైదులు, దుగ్గి బ్రహ్మం, వీర రాఘవరెడ్డి, పోటు దుర్గారావు, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తిరుమలగిరి మాజీ ఎంపిపి జెర్రిపోతుల యాదగిరి, శోభరాణి, ముల్కలపల్లి సీతయ్య, నందిగామ సైదులు పాల్గొన్నారు.



## ఉత్తనూర్‌లో రక్తదాన శిబిరం ప్రారంభం

**ప్రజాపక్షం/ఎర్రవల్లిః** ఉత్తనూరు తిరుమలరెడ్డి 61వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తూ అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియం ఆవరణంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అలంపూరు నియోజకవర్గం శాసనసభ్యులు విజయుడు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ మహానీయుడు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆ మహనీయుని ఆశయాలను ముందుకు కొనసాగించాలని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తు కాలంలో మరింతగా గొప్పగా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు ఉత్తనూర్ తిరుమల్ రెడ్డి ఆయన సతీమణి అలంపూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సువర్ణమ్మ , మాజీ జెడ్పిటిసి పుష్ప, నరసింహారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సంకపురం రాముడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉండేకారి మల్లయ్య, ఐజ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు, మున్సిపాలిటీ సీనియర్ నాయకులు మేకల శ్రీను, బిఆర్ఎస్‌వి జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య, ఉమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ, చిన్నరాముడు, సిందనూరు మాపాషా, మాజీ సర్పంచులు యాపదిన్నె మద్దిలేటి రామలింగన్న, భద్రయ్య, ఈశ్వర్ పాల్గొన్నారు.





## మూతవలి జనాబ్ రషీద్ అలీకి నివాళులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జమాల్ ఖాద్రి తండ్రి,లతీఫ్ సాహెబ్ దర్గా మూతవలి జనాబ్ రషీద్ అలీ మరణించడంతో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టణంలోని నివాసంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్య వచనాలు చెప్పి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, సింగం రామ్మోహన్, కొండూరు సత్యనారాయణ, మారగోని గణేష్, మెరుగు గోపి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, కందుల లక్ష్మయ్య, జె వెంకట్ రెడ్డి, ఊట్కూరు సందీప్ రెడ్డి దయాకర్ తదితరులు వెంట ఉన్నారు.

## రజతోత్సవ సభ ప్రచార పోస్టర్లు విడుదల



**ప్రజాపక్షం/ఆత్మకూరు (ఎం)** : తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం(టీజేఎఫ్) 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా ఆకాడమీ మాజీ చైర్మన్, టిజేఎఫ్ వ్యవస్థాపకులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈనెల 31 హైదరాబాద్ జలవిహార్లో నిర్వహిస్తున్న రజతో సభకు మండలం నుండి జర్నలిస్టు పెద్ద ఎత్తున తరలిరావాలని టియుడబ్ల్యూజే (H143) మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రేగోటి పాండురంగం పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో తహసిల్దార్ లావణ్య డిప్యూటీ తహశీల్దార్ సఫియొద్దిన్, ఆర్ఐ మల్లికార్జున రావుతో పాటు యూనియన్ నాయకులతో కలిసి రజతోత్సవ సభ ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు మల్లేష్, లోడి భాస్కర్, కాడిగళ్ళ వెంకటేష్, గాడిపల్లి ఉదయ్ కుమార్, మామిడి ఇంద్రా రెడ్డి, బబ్బూరి శివ లింగం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించిన ఎంపిడిఓ

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న ఉడుతలపల్లి గ్రామ పంచాయితీ లో ఇండ్లు లేకుండా ఉన్న 65మంది నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణాలను చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉడుతలపల్లిలో చేపడుతున్న ఇండ్ల నిర్మాణాలను బుధవారం స్థానిక ఎంపిడిఓ బండారు యాదగిరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఉడుతలపల్లిలో 65ఇండ్లు మంజూరు కాగ అందులో 18 ఇండ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. అందులో 12 ఇండ్లు బేస్ మెంట్ లేవల్ వరకు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇద్దరు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి చెరొక లక్ష రూపాయలు వారి బ్యాంక్ ఖాతాలో జమచేయడం జరిగిందని ఎంపిడిఓ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ప్రతి ఒక్కరు త్వరితగతిన ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు.





## యోగాతోనే ఆరోగ్యం

**ప్రజాపక్షం/మునగాల:** తనువు, మనసు, ఆత్మను ఏకంచేసేది ఒకేఒక్క సాధనం యోగా అని మండల వైద్యాధికారి డాక్టర్ రవీందర్ అన్నారు. ఈనెల 24న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ఆవరణలో యోగ శిక్షకులు చేవుల భవానితో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అనునిత్యం యోగా సాధనం చేయడం వల్ల ప్రజలకు మానసిక, శారీరక ఆరోగ్యంతో పాటు ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ ఎన్ కృష్ణవేణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/చండూరుః** ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత సైన్యం వీర వోహరం చేసి పాకిస్తాన్ ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేయడంలో విజయాన్ని కాంక్షిస్తూ భాతతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన తిరంగా యాత్ర ర్యాలీని విజయవంతం చేయాలని చండూరు బిజెపి మున్సిపల్ పట్టణ అద్యక్షుడు పందుల సత్యంగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన చండూరులో మాట్లాడుతూ ఈనెల 30న శుక్రవారం సాయంత్రం 3 గంటలకు చండూరు లోని హైస్కూల్ మైదానం నుండి తిరంగా యాత్ర ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం , వెంకన్న, భూతరాజు శ్రీహరి, బోడ ఆంజనేయులు , అన్నెపర్తి యాదగిరి , ఇరిగి ఆంజనేయులు , సోమ శంకర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల జాబితాను అధికారులు బహిర్గతం చేయాలి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకల కు తావు లేకుండా మండలంలోఇందిరమ్మ ఇండ్ల జాబితాను అధికారులు బహిర్గతం చేయాలని బిఆర్ఎస్ మండల నాయకులు,మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం నిరుపేద లకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తా అని చెబుతూ లేనిపోని షరతులు పెడుతున్నారు గ్రామంలో మంజూరు అయినా ఇండ్ల జాబితాను తక్షణమే ప్రభుత్వ అధికారులు గ్రామ పంచాయతీ లో అతికించాలన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా నిరుపేదలు ఎవ్వరు ఉన్నా వారందరికీ మంజూరు చేయాలని ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని కొరారు. 60 గజలలో ఇల్లు సాధ్యమేన కనీసం 120 గజాల లో ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించాలి 60 గజాల అనే పదాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. శక్తి ఉన్నవారు కొన్ని డబ్బులు కలుపుకొని ఇల్లు పెద్దగా కట్టుకుంటారు అలాంటి వారి అనుమతి ఇవ్వాలన్నారు. మర్రిగూడ మండల కేంద్రం లో కనీసం 100 ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.

### కోటేష్ ప్రమాదానికి కారణమైన
# లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కనగల్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ప్రైవేట్ వ్యక్తిని అక్రమంగా అసిస్టెంట్ గా పెట్టుకొని చావుకు కారణమైన లైన్ మెన్ పి. ఎల్లేష్ పై చర్యలు తీసుకొని మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి భిక్షమయ్యలు డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన లైన్ మెన్ ఎల్లేష్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం నల్లగొండ జిల్లా ఎస్ఈకి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కనగల్ మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్లేష్ అనే వ్యక్తి అదిమల్ల కోటేష్ ను తనకింద పనిచేయడానికి అక్రమంగా అసిస్టెంట్ గా పెట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అయితే గత మే నెల 3న స్తంభం ఎక్కించిగా కోటేష్ కరెంట్ షాక్ గురై తీవ్రమైన ప్రమాదం జరిగింది. లైన్ మెన్ ఎల్లేష్ ఎలాంటి అనుమతి లేనప్పటికి తను డ్యూటీ చేయకుండా అక్రమంగా నియమించుకున్న కోటేష్ తో పని చేయించడం వల్ల ప్రమాదం జరిగిందని ఆరోపించారు. జిల్లాలో లైన్ మెన్ ఎవ్వరూ సక్రమంగా డ్యూటీ నిర్వహించకుండా అక్రమంగా అసిస్టెంట్లను రోజువారి వేతనమిస్తూ నియమించుకొని అక్రమాలకు పాల్పడినప్పటికీ జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదిమల్ల కోటేష్ ప్రమాదానికి గురైన సందర్భంగా కోటేష్ ని నియమించుకున్న లైన్ మెన్ ఏల్లేష్ పూర్తి బాధ్యత వహించకుండా ఆపరేటర్ గా ఉన్నటు వంటి ఆర్టిజన్ గిరిబాబుపై అనేక ఆరోపణలు చేస్తూ విచారణలో అధికారులు తప్పుడు రిపోర్ట్ ఇచ్చే విధంగా కొన్ని సంఘాలతో కలుపుకొని అక్రమాలకు పాల్పడుతు మానసికంగా వేధించడం సరి కాదన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి లైన్ మెన్ ఏల్లేష్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా ఎస్ఈ ఎలక్ట్రిసిటీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు హెచ్చారించారు.ఈ కార్యక్రమంలో నరసింహ,పరుశరాములు,వెంకన్న సతీష్ ఉన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు





**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి,నల్లగొండ నియోజకవర్గ ఇంచార్జి ఎన్వి యాదవ్ హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, ఆకునూరి సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, జంపాల చంద్రశేఖర్, బక్కతోళ్ళ ఇస్తారి, ఎంఎ రఫీక్,ఎంకెఐ సిద్ధిక్, తేలు అన్న రవి, ఆరేళ్ళ కొండలు, గంగాధర స్వరాజ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని మండల కేంద్రంలో విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వేగు బాల్ నర్సయ్య, ఆత్మకూరు మండలం కేంద్రంలో పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బొబ్బల పద్మారెడ్డి, సామ కృష్ణారెడ్డి, భువనగిరి పార్లమెంట్ హడా కమిటీ సభ్యులు తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ శాఖ కార్యదర్శి ముకర్ల శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అర్గనైజింగ్ సెక్రటరి ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా ఉప్పగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్‌చేసి పేదలకు అల్పహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుళ్లపల్లి సురేష్, కొల్లు నర్సయ్య, చాపల శ్రీను, కొల్లు సత్యనారాయణ, గుండు నాగేశ్వరరావు, నెల్లూరి వెంకటేశ్వర్లు, సజ్జ రామ్మోహన్‌రావు, రావిళ్ల జనార్ధన్, బత్తిని రవీంద్ర, ముంద్రా రవి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు దోమల వెంకన్న, ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య కాసర్ల అంజయ్య పార్టీ నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరమల్ల మల్లేష్, శ్రీనివాస్,శ్రీరాములు,పగడాల యాదయ్య,కాస యాదయ్య, పోలే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అనంతగిరి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్వచ్ఛమైన రాజకీయాలకు స్ఫూర్తిదాతగా నిలిచారని అనంతగిరి మండల ఖానాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జొన్నలగడ్డ నాగేశ్వరరావు, రంగారావులు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు.



## అక్రమ సంబంధమే ప్రాణం తీసింది

**మనస్తాపంతో ఉరేసుకుని మృతి చెందిన కొండపల్లి జయంత్ అత్మహత్య కేసును చేధించిన పోలీసులు**

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని లక్ష్మిపురం కాలనీలో గత పిబ్రవరి నెలలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న కొండపల్లి జయంత్ కేసును పోలీసులు ఎట్టకేలకు చేధించారు. అతని భార్య శిరిష అదే కాలనీలో ఉంటున్న పేరేపల్లి జగన్ మద్య అక్రమ సంబంధం కొనసాగుతుంది. ఇది చూసిన జయంత్ మనస్థాపానికి గురై ఉరి వేసుకుని మృతి చెందినట్లు తేలింది. ఈ కేసులో దోషులైన జగన్, శిరిష లను బుధవారం పోలీసులు కోర్టుకు హాజరుపర్చగా 14 రోజుల పాటు రిమాండ్ విధించారు.

## సెల్‌ఫోన్‌లు అప్పగింత



**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు మండలానికి చెందిన నలుగురు వ్యక్తులు సెల్ ఫోన్‌లు పోయాయని గతవారం మునుగోడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అట్టి సెల్ ఫోన్ లను మునుగోడు పోలీసులు సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను గుర్తించారు.బుధవారం పోగొట్టుకున్న బాధితులకు వారి సెల్ ఫోన్‌లను మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి అందజేసి మాట్లాడుతూ ఎవరివైనా వివిధ కారణాల చేత సెల్ ఫోన్‌లను పోయినచో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు.

## ఎస్ఐ సందీప్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/చింతలపాలెం:** చింతలపాలెం ఎస్ఐగా సందీప్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సందీప్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. ఎస్ఐని సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి వెంకటరెడ్డి, గుడిసె వెంకటరెడ్డి, గంధం రామచంద్రయ్య, వీరంరెడ్డి నరేందర్‌రెడ్డి, చింత్రియాల రాజు, షేక్ సాయి బెల్లి ఉన్నారు.

## బహుముఖ ప్రజ్ఞశాలి సురవరం

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** తెలంగాణ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక వైతాళికుడుగా తెలంగాణ రాజకీయ, సాంఘీక చైతన్యం వంతుడుగా పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా, ప్రేరకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి. స్థానిక చరిత్రల గురించి, స్థానిక ప్రజల కడగండ్ల గురించి అతను పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ప్రత్యక్ష సాక్ష్యం. తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకుని 354 కవులతో కూడిన గోల్కొండ కవుల సంచిక గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహ ప్రచురించి గ్రంథ రూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో ప్రతాపరెడ్డి ఒక అధ్యాయం.

**రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో....** జోగులాంబ గద్వాల జిల్లా రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో గద్వాలలోని సురవరం ప్రతాప్‌రెడ్డి విగ్రహానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకటరాజరెడ్డి, రాధాకృష్ణరెడ్డి, రఘునాథ్ రెడ్డి, తిరుమల్‌రెడ్డి, బహుదూర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

